# వాస్తవం

డెయిలీ. కామ్

ఉన్నది ఉన్నట్లుగా

డిజిటల్ పత్రిక

మంగళవారం 19.05.2026

ఎడిటర్: ఎం.కృష్ణారెడ్డి (క్ర.ఆర్)



జర్నలిస్ట్స్ సంక్షేమ సంఘం

Red 914/2015

జర్నలిస్ట్స్ సంక్షేమమే పరమావధిగా

జర్నలిస్ట్స్ హక్కుల కోసం....

వాళ్ల ప్రగతి కోసం... పత్రికా స్వేచ్ఛ కోసం...

సభ్యత్వ నమోదు కోసం సంప్రదించండి సెల్ నెం॥ 9618616110


## నక్సల్స్ రహిత తెలంగాణను తీర్చిదిద్దిన

# పోలీస్ అధికారులకు సన్మానం


దేశంలో వామపక్ష తీవ్రవాదానికి ముగింపు పలికి, నక్సలిజం రహిత సమాజాన్ని నిర్మించడమే కేంద్ర ప్రభుత్వ సంకల్పమని కేంద్ర హోం మంత్రి అమిత్ షా అన్నారు. ఛత్తీస్‌గఢ్‌లోని జగదల్‌పూర్‌లో సోమవారం తీవ్రవాద ప్రభావిత ప్రాంతాల్లో మావోయిస్టుల నిర్మూలనకు కృషి చేసిన పోలీస్ అధికారులను సన్మానించారు. తెలంగాణ రాష్ట్రంలో నక్సలిజాన్ని సమూలంగా అణచివేసి, రాష్ట్రాన్ని నక్సల్స్ రహితంగా తీర్చిదిద్దడంలో ప్రతిభ కనబరిచిన తెలంగాణ పోలీస్ ఉన్నతాధికారులను హోం మంత్రి సన్మానించారు.తెలంగాణ సమాచారం. మావోయిస్టుల నిర్మూలనకు కృషి చేసిన పోలీసు అధికారులకు సన్మానం సందర్భంగా హోం మంత్రి అమిత్ షా తెలంగాణ రాష్ట్రం గురించి ప్రత్యేకంగా ప్రస్తావించారు. తెలంగాణ డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ సీవీ ఆనంద్, రాష్ట్ర భద్రతా సలహాదారు, మాజీ డీజీపీ బి.శివధర్ రెడ్డి, డీజీపీ ఆపరేషన్స్ (ఆక్టోపస్ & గ్రేహౌండ్స్) అనిల్ కుమార్, మల్కాజ్‌గిరి కమిషనర్ & మాజీ ఎస్ఐబీ ఐజీపీ సుమతితో పాటు ఆమె నేతృత్వంలోని ఎస్ఐబీ బృందాన్ని అమిత్ షా సత్కరించి, వారి విశేష సేవలను అభినందించారు.అనంతరం హోం మంత్రి మాట్లాడుతూ.. 2024 జనవరిలో ఒక అంతర్గత సమా



వేశంలో 2026 మార్చి 31 నాటికి దేశంలో నక్సలిజాన్ని పూర్తిగా తుడిచిపెట్టాలని తాము కాలపరిమితిని నిర్దేశించుకున్నట్లు వెల్లడించారు. "మావోయిస్టులు పూర్తిగా నిర్మూలిస్తామని మేం నిర్ణయం తీసుకున్నప్పుడు చాలామంది ప్రైవేట్ చర్చల్లో ఇది సాధ్యం కాదంటూ సందేహాలు వ్యక్తం చేశారు. కానీ మేం స్పష్టమైన ప్రణాళికతో, పక్కా వ్యూహంతో ముందుకు సాగాం. మా దంతేశ్వరి అమ్మవారి ఆశీస్సులతో ఈ రోజు బస్తర్ ప్రాంతాన్ని నక్సల్స్ రహితంగా ప్రకటించడం ఎంతో సంతోషంగా ఉంది" అని అమిత్ షా పేర్కొన్నారు. ఛత్తీస్‌గఢ్ ఇప్పుడు నక్సలిజం మహమ్మారి నుంచి విముక్తి పొందిందని, వామపక్ష తీవ్రవాదానికి వ్యతిరేకంగా సాగిన సుదీర్ఘ పోరాటంలో ఇదొక చరిత్రాత్మక మైలురాయి అని ఆయన కొనియాడారు.1970వ దశకం నుంచి 2026 మార్చి 31వరకు దాదాపు మూడు తరాల పాటు దేశ ప్రజలు నక్సలిజం అనే ఒక పీడకలను చవిచూశారని అమిత్ షా ఆవేదన వ్యక్తం చేశారు. నక్సల్స్ ప్రభావిత ప్రాంతాల్లో తీవ్ర రక్తపాతం, అభివృద్ధి నిలిచిపోవడం, యువత భవిష్యత్తు అంధకారమవ్వడం వంటి పరిస్థితులు ఉండేవని ఆయన గుర్తుచేశారు. నక్సలిజం నిర్మూలన పోరాటంలో దేశంలోని దాదాపు అన్ని రాష్ట్రాలకు చెందిన జవాన్లు ప్రాణ త్యాగం చేశారని, వారి బలిదానాల వల్లే నేడు ఈ విజయం సాధ్యమైందని హోం మంత్రి అన్నారు.నక్సలిజం కేవలం ఒక ప్రాంతానికి పరిమితమైన సమస్య కాదని, తన సొంత రాష్ట్రమైన గుజరాత్‌తో పాటు దేశవ్యాప్తంగా దీనిపై ఆందోళన ఉండేదని షా తెలిపారు. ఒక జీవిత కాలంలో సాధించలేమనుకున్న అసాధ్యమైన లక్ష్యాన్ని భద్రతా దళాల సమన్వయం, పట్టుదలతో సాకారం చేశామని అమిత్ షా హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉన్నతాధికారులు, భద్రతా దళాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# రోడ్లపై నమాజ్ వద్దు...

- ముస్లింలు జనాభాను నియంత్రించుకోవాలి
- యూపీ సీఎం యోగి సంచలన వ్యాఖ్యలు



రోడ్లపై నమాజ్ చేసే విషయంలో ముస్లింలకు ఉత్తర ప్రదేశ్ సీఎం యోగి ఆదిత్యనాథ్ కీలక హెచ్చరిక జారీ చేశారు. యూపీలో ఇకపై రోడ్లపై నమాజ్ చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. లక్నోలో సోమవారం జరిగిన ఒక కార్యక్రమంలో సీఎం యోగి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. రోడ్లను బ్లాక్ చేసి, నమాజ్ చేయడం సరికాదని సూచించారు. చట్టం అందరికీ సమానమే అన్నారు."అందరూ నన్ను అడుగుతుంటారు. ఉత్తర ప్రదేశ్‌లో ప్రజలు రోడ్లపై నమాజ్ చేయరా అని. అలాంటిది ఇక్కడ ఉండదని చెబుతుంటా. కావాలంటే వెళ్లి చూడమని చెబుతా. రోడ్లు ఉన్నవి రవాణా కోసం. ఎవరైనా రోడ్ల మీదకు వచ్చి ట్రాఫిక్ అడ్డుకోవాలని చూశారా..? ఇబ్బంది పెట్టారా..? రోడ్లపై ప్రజలు వెళ్లకుండా అడ్డుకునే హక్కు ఎవరికైనా ఉందా..? కొంతమంది అడుగుతుంటారు.. తాము ఎక్కువ మంది ఉన్నప్పుడు ఇలా నమాజ్ చేయకుండా ఉండటం సాధ్యం కాదు కదా అని. మీ ఇంట్లో అంత స్థలం లేకపోతే.. దానికి అనుగుణంగా జనాభా తగ్గించుకోండి. అనవసరంగా జనాభా పెరగడాన్ని తగ్గించుకోవాలి. ప్రభుత్వ నిబంధన అంటే.. అది చట్టమే. అది అందరికీ సమానంగా వర్తిస్తుంది. నమాజ్ తప్పనిసరి. కానీ, మీ షిఫ్టుకు అనుగుణంగా చేసుకోండి. మేం ఆపం. కానీ, రోడ్లపై నమాజ్ చేయొద్దు" అంటూ యోగి వ్యాఖ్యానించారు.

## నేడు, రేపు రాష్ట్రంలోని పలు జిల్లాలకు వర్షసూచన



భానుడి భగభగలతో ఉక్కిరిబిక్కిరి అవుతున్న తెలంగాణ ప్రజలకు వాతావరణ శాఖ చల్లటి కబురు అందించింది. ఉపరితల చక్రవాత ఆవర్తనం ప్రభావంతో రాష్ట్రంలో నేడు, రేపు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ శాఖ తెలిపింది. దీంతో హైదరాబాద్, భద్రాద్రి కొత్తగూడెం, నల్లగొండ, వికారాబాద్, మహబూబ్‌నగర్, కామారెడ్డి, మల్కాజిగిరి, రంగారెడ్డి,వనపర్తి,గద్వాల జిల్లాల్లో వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపింది.తెలంగాణ సమాచారం.అలాగే ఎల్లుండి నుంచి తెలంగాణలో ఎండల తీవ్ర మరింత పెరగనుంది. దీంతో పలు జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ చేశారు. ప్రజలు బయటలకు వెళ్లేటప్పుడు తగు జాగ్రత్తలు తీసుకొని ఎండల దృష్ట్యా అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు.

# కొణతం బక్కారెడ్డి ఆశయాలను కొనసాగిద్దాం

వాస్తవం : మోత్కూర్
భారత కమ్యూనిస్టు పార్టీ సీనియర్ నాయకులు కొణతం బక్కారెడ్డి 16వ వర్ధంతిని ఈరోజు మోత్కూర్ కేఆర్ భవన్ లో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి ,చేనేత కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి పాచికంటి లక్ష్మీ నరసయ్య గారు హాజరైనారు బక్క రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి తదనంతరం పాసికంటి లక్ష్మీ నరసయ్య మాట్లాడుతూ బక్కారెడ్డి భూస్వామ్య కుటుంబంలో పుట్టి కమ్యూనిస్టు పార్టీ సిద్ధాంతాలకు ఆకర్షితులై యువజన సంఘంలో చేరి యువజన సమస్యలపై నిరంతరం పోరాటం చేసినాడు అని అలాగే సిపిఐ పార్టీలో ప్రాంతీయ కార్యదర్శిగా జిల్లా పార్టీ కార్యవర్గ సభ్యులుగా రాష్ట్ర పార్టీ కౌన్సిల్ మెంబర్గా అనేకమార్లు పనిచేసినాడు ఈ ప్రాంత సమస్యలపై రైతు సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షునిగా ఈ ప్రాంతానికి పునాదిగాని కాలువ ద్వారా రైతులకు సాగునీరు తాగునీరు అందించాలని అనేకమార్లు పాదయాత్రలు ,బైకు ర్యాలీలు నిర్వహించడం జరిగిందని ఒక మారు రావన్నపేట శాసనసభ్యుగా పోటీ చేసి 23 వేల ఓట్లు సాధించిన ఘనత బక్కా రెడ్డి గారికి దక్కిందని నేటి యువత వా



రి ఆశ యాల కోసం నిరంతరం పోరాటం చేయాలని ఈ ప్రాంతానికి పునాది గాని ద్వారా నీళ్లు రైతులకు అందించిన పుడే వారికి నిజమైన నివాళి అని వారు తెలిపారు .ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ మండల కార్యదర్శి సహాయ కార్యదర్శి అన్నెపు వెంకట్ పుల్లకరంమల్లేష్ గీత పనివారలసంఘం జిల్లా అధ్యక్షుడు చాపల అంజయ్య పట్టణ కార్యదర్శి బోయిన ఉప్పలయ్య .తాడూరు లక్ష్మీనరసయ్య .బీసీ సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు పెండం వెంకటేశ్వర్లు .పోచం కన్నయ్య. తాపీ సంఘం పట్టణ అధ్యక్షులు .ఎండి పాషా ,ఎల్ల ఆనందు జంగలింగం బొడ్డుపల్లి వెంకన్న ,ఎండి అబ్బాస్ తదితరులు పాల్గొన్నారు

# రామగుండంలో పిరియాడిక్ లేబర్ ఫోర్స్ సర్వే నిర్వహణ

## ఉమ్మడి జిల్లా గణాంక శాఖ అధికారి గుర్రం శ్రీనివాస్ గౌడ్

వాస్తవం : గోదావరిఖని
ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా చేస్తున్న సర్వేలో భాగంగా రామగుండంలో గణాంక శాఖ ఆధ్వర్యంలో పిరియాడిక్ లేబర్ ఫోర్స్ సర్వేను గణాంక శాఖ అధికారి గుర్రం శ్రీనివాస్ గౌడ్ సర్వే నిర్వహించారు.రామగుండం మున్సిపల్ కమిషనర్ అరుణ శ్రీ ని తన కార్యాలయంలో కలిసి సర్వే కరపత్రాలను అందించి సర్వే ప్రాముఖ్యతను వివరించారు.జాతీయ గణాంక శాఖ 2026వ సంవత్సరానికి గాను ప్రజల ఉపాధి స్థితిగతులపై పిరియాడిక్ లేబర్ ఫోర్స్ సర్వే రామగుండంలో సర్వే చేశారు.ఈ సందర్భంగా ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా పట్టణాలను,గ్రామాలను ఎంపిక చేసుకుని ప్రజల ఉపాధి స్థితిగతులపై సర్వేలో మొదట సాధారణ వివరాలతో సర్వే చేసిన,అనంతరం మొబైల్ ట్యాబ్ ద్వారా గ్రామంలోని కొన్ని కుటుంబాలను ఎంపిక చేసి మూడు నెలల పాటు నెలకు ఒకసారి పూర్తి సర్వే చేసి ప్రత్యేక ట్యాబ్లో వివరాలు నమోదు చేస్తామని తెలిపారు.తొలి విడతలో కుటుంబ యజమాని పేరు ,సభ్యులు వారి విద్యా అర్హతల గురించి,చదువు మానేసిన,ఉ



న్నత చదువులు,వృత్తివిద్య కోర్సులు,ఉద్యోగం,స్వయం ఉపాధి, వివరాలు రోజువారి కూలీ అయితే వారంలో ఏ పని చేశారో, ఎన్ని గంటలు పని చేశారో,ఎంత వేతనం పొందారో వివరాలతో పాటు మహిళలు స్వయం ఉపాధి పొందే వాళ్ళు అయితే వారి ఆదాయ వివరాలు,ఆన్లైన్ ఆర్డర్స్,ప్లాట్ఫారం వర్కర్స్,గిగ్గు వర్కర్స్ జొమాటో,స్విగ్గి, రాపిడో,ఓలా,ఉబర్ వంటి ఆన్లైన్ ఆర్డర్స్ లో పనిచేసేటువంటి వ్యక్తుల యొక్క విషయాలను నమోదు చేసుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ చిదురాల నాగరాజ్,మున్సిపల్ వార్డ్ ఆఫీసర్ మహేందర్,మున్సిపల్ బిల్ కలెక్టర్ శ్రావణ్,మున్సిపల్ మెప్మాసెక్షన్ సిబ్బంది అధ్యక్షురాలు పర్స రజిత,ఆర్పీ ఠాకూర్ నాగరాణి,మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సంక్షేమ సంఘం

## రాష్ట్ర ఈసీ సభ్యులు రాష్ట్ర కార్యదర్శిగా కన్నూరి రాజులి

వాస్తవం : పెద్దపల్లి ప్రతినిధి
జర్నలిస్టుల సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు మానసాని కృష్ణారెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్ర రాష్ట్ర అధ్యక్షులు తక్కెళ్ళపల్లి శ్రీనివాస్,కానుగంటి రాజు లు రాష్ట్ర ఈసీ సభ్యులు (రాష్ట్ర కార్యదర్శి)గా సీనియర్ జర్నలిస్ట్ వాస్తవం దినపత్రిక పెద్దపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ కన్నూరి రాజు ఏకగ్రీవంగా ప్రకటించారు.ఆదివారం హన్మకొండ పట్టణంలోని ఆదర్శ లా కాలేజీలో జర్నలిస్టుల సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రథమ సదస్సు రాష్ట్ర అధ్యక్షులు తక్కెళ్ళపల్లి శ్రీనివాస్ అధ్యక్షతన జరిగింది.ఈ సదస్సుకు హనుమకొండ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా జర్నలిస్టుల సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు మానసాని కృష్ణారెడ్డి హాజరయ్యారు.ఈ సదస్సు సందర్భంగా రాష్ట్ర కమిటీని ప్రకటించారు.అందులో భాగంగా పెద్దపల్లి జిల్లాకు చెందిన సీనియర్ జర్నలిస్టు ప్రస్తుతం వాస్తవం పత్రిక పెద్దపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ గా పనిచేస్తున్న కన్నూరి రాజు ను రాష్ట్ర ఈసీ సభ్యులు (రాష్ట్ర కార్యదర్శి)గా జాతీయ అధ్యక్షులు మానసాని కృష్ణారెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్ర అధ్యక్షులు తక్కెళ్ళపల్లి శ్రీనివాస్,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాను గంటి రాజు ఏకగ్రీవంగా ఎ న్నుకున్నట్లుగా ప్రకటించారు.జ ర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం సంక్షేమం కోసం పోరా టం జర్నలిస్టుల సంక్షేమ సం ఘం కన్నూరి రాజు ను రాష్ట్ర ఈసీ



మెంబెర్ (రాష్ట్ర కార్యదర్శి )గా జర్నలిస్టుల సంక్షేమ సం ఘం తనపై నమ్మకంతో జాతీ య అధ్యక్షులు మానసాన్ని కృష్ణారెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు తక్కెళ్ళపల్లి శ్రీనివాస్ కానుగంటి రాజు ప్రకటించడంపై వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.రా బోయే రోజుల్లో రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం,వారి హక్కుల కోసం,వారి సంక్షేమం కోసం పోరా టం చేస్తానని తెలిపారు.జర్నలిస్టులను ఐక్యం చేస్తానని జర్నలి స్టుల సంక్షేమ సంఘం బలోపేతం చేసేందుకు తన వంతుగా కృషి చేస్తానని కన్నూరి రాజు తెలిపారు.త్వరలోనే పెద్దపెల్లి జిల్లాలో జర్నలిస్టుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో భారీ సభ ఏర్పాటు చేయనున్నట్లుగా ప్రకటించారు.

# మంచిర్యాల జిల్లా.చెన్నూరు పుప్పాల హనుమాన్ ఉండి పగల కొట్టిన వ్యక్తి అరెస్టు




వాస్తవం : చెన్నూర్ అర్బి
టౌన్ పోలీస్ స్టేషన్ పుప్పాల హనుమాన్టెంపుల్ హుండీ పగులగొట్టిన వ్యక్తిఅరెస్ట్ పుప్పాల హనుమాన్ టెంపుల్ హుండీ ని నిన్న రాత్రి 10 గంటల సమయంలో ఎవరో గుర్తు తెలియని వ్యక్తి పగులగొట్టి అందులో చిల్లర డబ్బులను దొంగిలించినాడని గుడి పూజారి శ్రీకాంత్ ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న చెన్నూర్ పట్టణ పోలీసులు విచారణ చేపట్టి నిందుతుణ్ణి 24 గంటల లోపే పట్టుకొని విచారించగా అతను పిన్నారం గ్రామానికి చెందిన.గుర్తించినారు. అతనికి మతి స్థిమితం సరిగాలేదు అదేవిధంగా మద్యం సేవిస్తూ విధుల వెంట తిరుగుతుంటాడని అదేవిదంగా నిన్న మద్యం మత్తులో వీదుల వెంట నడుచుకుంటూ వెళ్తూ టెంపుల్ బయట వున్న హుండీని రేకును తొలగించి అందులో చిల్లర డబ్బులు రూ 400/- దొంగిలించినట్లు విచారణలో తెలినట్లు అతని వద్ద నుండి రూ 100/- చిల్లర డబ్బులు రికవరీ చేసుకొని అరెస్ట్ చేసినట్లు చెన్నూర్ పట్టణ సీఐ బన్సీలాల్ తెలిపారు. దొంగను పట్టుకోవడంలో శ్రమించిన పోలీస్ సిబ్బంది భూమయ్య, ఖదీర్ లక్ష్మణ్ లను సీఐ బన్సీలాల్, ఎస్ ఐ శ్యామ్ పటేల్ అభినందించారు.చెన్నూర్ పట్టణ పోలీసులు.

# కాటారం మార్కెట్ అభివృద్ధికి కీలక నిర్ణయాలు



వాస్తవం : కాటారం
కాటారం వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో చైర్పర్సన్ పంతకాని తిరుమల అధ్యక్షతన సోమవారం సర్వసభ్య సమావేశం నిర్వహించారు. సమావేశంలో వైస్ చైర్మన్, డైరెక్టర్లు పాల్గొని మార్కెట్ అభివృద్ధితో పాటు రైతులకు మెరుగైన మౌలిక సదుపాయాల కల్పనపై పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. మార్కెట్ యార్డ్ అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని సభ్యులు అభిప్రాయపడ్డారు. మార్కెట్ కాంపౌండ్ వాల్ నిర్మాణానికి రూ.కోటి మంజూరు చేయించిన రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబుకు సమావేశంలో కృతజ్ఞతల తీర్మానం చేశారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయానికి వెళ్లిన మార్కెట్ కమిటీ సభ్యులు 12 ఎకరాల 9 గుంటల మార్కెట్ యార్డ్ స్థలాన్ని సర్వే చేసి సరిహద్దులు చూపించాలని రెవెన్యూ అధికారులను కోరారు. సర్వే పూర్తయ్యిన వెంటనే ప్రహరీ గోడ నిర్మాణ పనులు ప్రారంభించనున్నట్లు తెలిపారు.రాబోయే రోజుల్లో మార్కెట్ ప్రాంగణంలో కోల్డ్ స్టోరేజ్, గోదాములు, సీసీ ప్లాట్ఫాంల నిర్మాణంతో పాటు మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని సమావేశంలో తీర్మానించారు. రైతులకు అవసరమైన సదుపాయాలు కల్పించి మార్కెట్ను మరింత అభివృద్ధి పరచాలని సభ్యులు నిర్ణయించారు.సమావేశంలో వైస్ చైర్మన్ బ్రహ్మారెడ్డి, డైరెక్టర్లు తిరుపతిరావు, శ్రీనివాస్, రమేష్, చడవలి రాజయ్య, రాజారాం, రామకృష్ణ, శ్రీనివాస్ రెడ్డి, ఇర్షాద్, సెక్రటరీ లా షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

# మే 21 నుండి జరగనున్న కాళేశ్వరం సరస్వతి అంత్య పుష్కరాల ఏర్పాట్లను పరిశీలించిన

## జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్





వాస్తవం : భూపాలపల్లి

భూపాలపల్లి జిల్లా కాళేశ్వరం వద్ద మే 21 నుండి జూన్ 1 వరకు నిర్వహించనున్న సరస్వతి అంత్య పుష్కరాల ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్‌తో కలిసి సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రధాన ఘాట్‌ను పరిశీలించిన కలెక్టర్ భక్తుల సౌకర్యార్థం గోదావరి నదిలో క్వయర్ మ్యాట్ ఏర్పాటు చేయాలని, పారిశుద్ధ్య పనులను వేగవంతం చేసి పరిశుభ్రం చేయాలని ఆదేశించారు. భక్తులు సమాచారం తెలుసుకునేలా తగిన సైన్ బోర్డులు ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు.అనంతరం హెలిప్యాడ్‌ను పరిశీలించి, హెలిప్యాడ్ చుట్టూ బ్యారికేడ్లు ఏర్పాటు చేయడం, నీరు చల్లడం, ప్రధాన ఘాట్ నుండి సరస్వతి ఘాట్ వరకు ఏర్పాటు చేసిన తాత్కాలిక రహదారిపై నిరంతరం నీటిని చల్లుతూ ఉండాలని ఆదేశించారు. అలాగే హెలిప్యాడ్ వద్ద పెయింటింగ్, రోడ్డు మరమ్మతులు త్వరగా పూర్తి చేయాలని సూచించారు.తరువాత సరస్వతి ఘాట్‌ను పరిశీలించిన కలెక్టర్ భక్తులు బట్టలు మార్చుకునే గదులు, షవర్ ట్యాప్స్ వంటి సదుపాయాలను పరిశీలించారు. గోదావరి నదిలో నీటి మట్టాన్ని పరిశీలించి, భద్రతా చర్యల్లో భక్తులు నదిలోకి వెళ్లకుండా ప్రతి 50 మీటర్లకు బ్యారికేడ్లు ఏర్పాటు చేసి, గజ ఈతగాళ్లను నియమించాలని సూచించారు. ఘాట్ మెట్లపై వేసిన అచ్చుల డిజైన్లకు రంగులు వేయాలని, సరస్వతి ఘాట్ వద్ద ఏర్పాటు చేస్తున్న సదుపాయాలను వేగంగా పూర్తి చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. అలాగే స్టాల్స్ ఏర్పాటు చేయుచున్న ప్రాంతాన్ని, టెంట్ సిటీ ప్రాంతాన్ని కూడా పరిశీలించారు. మ్యూజియాన్ని పరిశీలించిన కలెక్టర్ సమయం తక్కువగా ఉన్నందున ముఖ్యమైన పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ప్రతి విగ్రహం వద్ద పూర్తి సమాచారాన్ని ప్రదర్శించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, ఆర్డిఓ లు హరికృష్ణ, రవీందర్, ఇరిగేషన్, ఆర్ అండ్ బి, పంచాయతి రాజ్, విద్యుత్తు, పంచాయతి రాజ్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# 20న మెడికల్ షాపులు బంద్‌కు సహకరించాలి



## మెడికల్ అసోసియేషన్ నాయకుల విజ్ఞప్తి

వాస్తవం : అందోల్

ఈనెల 20వ తేదిన ఆల్ ఇండియాలో మెడికల్ షాపులు బంద్ చేసేందుకు నిర్ణయించడం జరిగిందని జోగిపేట లో కూడా బంద్ కు అందరు సహకరించాలని జోగిపేట మెడికల్ సంఘం నాయకులు ఎదిరి రమేష్, రాచకొండ సాయిబాబా, గుండా శీను లు ఒక ప్రకటనలో తెలిపారు. ఆన్‌లైన్ లో మందుల డెలివరీకి వ్యతిరేకంగా ఈ బందును నిర్వహిస్తున్నామని తెలిపారు. కాబట్టి మందులు అవసరమైన వారు ఒక రోజు ముందుగానే కొనుగోలు చేసుకోవాలని వారు కోరారు. కష్టమర్లే మాకు దేవుళ్ళని అలాంటి కస్టమర్లకు ఆన్‌లైన్ ద్వారా జరుగుతున్న మోసపూరితమైన మందుల విక్రయాలను అరికట్టడానికే షాపులను బంద్ చేసి నిరసన తెలియజేస్తున్నా మని. అర్హత కలిగిన ఫార్మాసిస్టులు లేకుండా మందుల విక్రయాలు జరపడం ఆరోగ్యానికి ప్రమాదకరమని వారు తెలియజేశారు . బుధవారం నాడు జరిగే బంద్ విషయమై జోగిపేట పట్టణంలోని తహసీల్దారు, పోలీస్‌స్టేషన్‌లలో ముందస్తుగా సమాచారం ఇవ్వడం జరిగిం దని. మెడికల్ షాపును బంద్‌కు అందరూ సహకరించాలని వారు కోరారు .

# కాటారంలో ఘనంగా యువజన క్రీడా వారోత్సవాలు

వాస్తవం : కాటారం

ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 డేస్ యాక్షన్ ప్లాన్‌లో భాగంగా కాటారం మండల కేంద్రంలోని టిడబ్ల్యూఆర్ఎస్ పాఠశాల మైదానంలో యువజన,క్రీడా వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా యోగా, 2కే రన్‌తో పాటు పలు క్రీడా పోటీలు నిర్వహించగా యువత, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.జిల్లా క్రీడా సంఘం అధ్యక్షుడు పంతకాని సమ్మయ్య ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ– యువత ఆరోగ్యవంతమైన జీవన విధానాన్ని అలవర్చుకోవాలని సూచించారు. క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయని తెలిపారు.కార్యక్రమంలో భూపాలపల్లి జిల్లా చెస్ ఉపాధ్యక్షులు గంట దేవదాస్, ఎంపీడీవో బాబు, ఉపసర్పంచ్ బానయ్య, పూర్ణ చంద్రరావు, ఉదరి లక్ష్మణ్, గజ్జల రాజేందర్, క్రీడాకారులు, వాకర్స్ అసోసియేషన్ సభ్యులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు పాల్గొన్నారు.




# కోటపల్లి మండలం సిరిస గ్రామంలో అర్ధరాత్రి ఆదివాసి ఇల్లు కాలిపోవడానికి కారకులైన పెత్తందారి పైన చర్యలు తీసుకోవాలి

వాస్తవం : చెన్నూర్ ఆర్సి

2,77,000 రూపాయలు, 10 తులాల వెండి తో పాటు సర్వం మంటల్లో కాలిపోయాయి కట్టుబట్టలతో బయటపడ్డ ఆదివాసి కుటుంబాన్ని పట్టించుకోని ప్రభుత్వం మరియు పోలీస్ అధికారులు తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం(టీఏజీఎస్) జిల్లా కార్యదర్శి ఎర్మ పున్నం.కోటపల్లి మండలం సిర్స గ్రామంలో అద్దె ఇంట్లో నివాసం ఉంటున్న సిడం లచ్చన్న, సిడం రాకేష్ అనే ఇద్దరు ఆదివాసీల ఇండ్లు కాలిపోవడానికి కారకులైన వారి పైన చర్యలు తీసుకోవాలని తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం(టి ఏ జి ఎస్) జిల్లా కార్యదర్శి ఎర్మ పున్నం డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా వారు ఘటన స్థలాన్ని పరిశీలించి బాధ్యత కుటుంబాన్ని పరామర్శించి అందుకు గల కారణాలను అడిగి తెలుసుకున్నారు.సిడం లచ్చన్న, సిడం రాకేష్ మహారాష్ట్ర నుండి పది సంవత్సరాల క్రితం సిర్స గ్రామానికి బ్రతుకుదెరువు కోసం వచ్చి ఒక అద్దె ఇంట్లో వ్యవసాయ పాలేరు పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు.మే 5వ తేదీన బీరం భాస్కర్ రెడ్డి తన పెరటిలో ఉన్న చెత్త ను కాల్చి వేసి ఆ నిప్పులు ఆర్పక పోవడం తో అర్ధ రాత్రి సమయంలో ఆ నిప్పురవ్వలు ఇంటికి అంటుకొని చుట్టుముట్టాయి, అతి కష్టం మీద బ్రతికి బయట పడ్డారు, మంటలు ఎగిసిపడటంతో లోపలికి వెళ్ళి ఏమి సామాను తీయలేక పోయారు. అందులో 2,77,000 రూపాయల నగదు.10 తులాల వెండి తో పాటు సర్వం కోల్పోయారు.బాధితుడికి అమ్మ, నాన్న, భార్య ఒక కూతురు ఉన్నారు. ఇంత జరిగినా బీరం భాస్కర్ రెడ్డి తనకేమీ తెలియదనట్లుగా వ్యవహరిస్తు అందరినీ తప్పుదోవ పట్టిస్తున్నాడు, మరో పక్క తన యజమాని అయిన కెనిగరపు మల్లారెడ్డి తన వద్ద 4సం,, లుగా పాలేరు పనిచేస్తూ ఈ ఘటనలో కట్టు బట్టలతో బయటపడ్డ రాకేష్ కుటుంబాన్ని పరామర్శించి, ధైర్యం చెప్పి ఓదార్చాల్సిందిపోయి మానసికంగా హింసించడం ఏమాత్రం సమంజసం కాదని, ఈ ఘటన జరిగి 10 రోజులు గడిచిపోయిన మంత్రి వివేక్ పట్టించుకోక పోవడం, పోలీస్ అధికారులు కూడా నామమాత్రంగా వ్యవహరించడం సిగ్గుచేటు. ఒక నిరుపేద ఆదివాసి పైన ఈ రకంగా వ్యవహరించడం కరెక్ట్ కాదని ఇకనైనా మంత్రి వివేక్ వెంకటస్వామి, పోలీస్ అధికారులు స్పందించి కట్టుబట్టలతో బయటపడ్డ ఆదివాసి కుటుంబాలకు మానవతా దృక్పథం తో న్యాయం చేసి అందుకు కారకులైన వారిపైన చర్యలు తీసుకొని నష్టపరిహారం అందించాలని కోరారు. లేని యెడల తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం(టి ఏ జి ఎస్) ఆధ్వర్యం లో ఈ ఘటనకు కారకులైన బీరం భాస్కర్ రెడ్డి గారి ఇంటి నీ ముట్టడించి ఆందోళన కార్యక్రమాలు చేపడతామని అన్నారు. తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు తలండి ముత్తయ్య, జిల్లా నాయకులు ఆత్రం సంపత్, కోర్తే సమ్మయ్య, మండల నాయకులు తలండి మైసయ్య, సోయమ్ దుర్గయ్య, రాజాబాపు లు పాల్గొన్నారు.



# ఐకేపీ కేంద్రాల్లో రైతన్నల అరిగోసలు

**లారీలు రావట్లేవంటూ కాంటలు ఆలస్యం చేస్తున్న నిర్వాహకులు అకాలవర్షాలు పడుతున్న సమయంలో కేంద్రాల్లో పేరుకుపోయిన ధాన్యం రాశులు తరుగు పేరుతో కింటాకు రెండుకిలోల కోత పెడుతున్న మిల్లర్లు**



వాస్తవం : తిరుమలగిరి

సూర్యాపేట జిల్లా తిరుమలగిరి మండల వ్యాప్తంగా నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలు రైతుల పాలిట శాపంగా మారినాయాన్నది వాస్తవం. అధికారుల, కేంద్రాల నిర్వాహకుల నిర్లక్ష్యం, రవాణా సదుపాయాల లేమితో రైతాంగం తీవ్ర ఆందోళనకు గురవుతోంది. ఐకేపీ కేంద్రాల్లో నిలువనీడ, త్రాగునీరు లేక, కాంటాలు కాక, రోజుల తరబడి ధాన్యాన్ని కాపలా కాస్తూ రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్న పరిస్థితి చూడవచ్చును. వానాకాలం సమీపిస్తున్న వేళ రైతులు నారు మళ్ళు, దున్నకాల పనుల్లో నిమగ్నం కావాల్సిన సమయంలో కొనుగోలు కేంద్రాల వద్ద పడిగాపులు గాస్తున్న దుస్థితి నెలకొంది. సకాలంలో ధాన్యం తరలింపు జరగకపోవడంతో కొనుగోలు ప్రక్రియ పూర్తిగా నత్తనడకన సాగుతోంది. లారీల కొరత కారణంగా ధాన్యం ఎగుమతులు పూర్తిగా నిలిచిపోవడంతో కొనుగోలు కేంద్రాల వద్ద ధాన్యం రాశులు అనేకం పేరుకుపోయాయి. మరోవైపు ధాన్యం బస్తాలు తరలించిన లారీలను దిగుమతి చేయడం ఆలస్యమవుతున్న పరిస్థితి.ఇదిలా ఉండగా.! మిల్లర్లు ఐకేపీ కేంద్రాల నిర్వాహకులతో కుమ్మక్కై కాంటాలు పూర్తయి ధాన్యం బస్థాలును దిగుమతి సమయంలో తరుగు పేరిట కింటాకు రెండు నుండి మూడు కేజీలు కోత విధిస్తున్నారని బహిరంగ ఆరోపణలు వినిపిస్తున్నాయి. అంతేకాకుండా వ్యవసాయ మార్కెట్ లో కొంతమంది కమిషన్ దారులు రైతుల వద్ద తక్కువ ధరకు కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఐకేపీ నిర్వకులతో చేతులు కలిపి ప్రభుత్వ ధరకోసం వెంటవెంటనే లోడింగ్ చేపించి మిల్లులకు తరలిస్తున్న పరిస్థితి చూడవచ్చును. ఇప్పటికే పెట్టుబడుల వలన నష్టాల్లో ఉన్న తమను ఈ తరుగు మరింత నష్టాల్లోకి నెడుతోందని, రైతుల కష్టానికి విలువ లేకుండా పోతుందా అంటూ అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యం తేమ శాతం, తాలు పేరుతో కాంటాలు ఆలస్యం చేస్తే వడ్లను ఆరబోసి, తూర్పలా పట్టి కుప్పజేసినామని, అకాల వర్షాలు కురిస్తే ధాన్యం తడిసి భారీ నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఐకేపీ కేంద్రాల నిర్వాహకులు టార్పాలిన్ పట్టాలు ఇవ్వట్లేరని రైతులు చెబుతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు జోక్యం చేసుకుని వెంటనే లారీలను సమకూర్చి ధాన్యం తరలింపు వేగవంతం చేయాలని, మిల్లర్ల అక్రమ తరుగు దందాపై చర్యలు తీసుకోవాలని రైతాంగం డిమాండ్ చేస్తోంది.

# మీకు అండగా మేము ఉంటాం

**ఫిలిం ఛాంబర్ ఆఫ్ కామర్స్ జనరల్ సెక్రెటరీ వి .ఎల్.శ్రీధర్**




వాస్తవం : జూబ్లీహిల్స్

తెలంగాణ రాష్ట్ర ఫిలిం చాంబర్ ఆఫ్ కామర్స్ జనరల్ సెక్రెటరీ వి .ఎల్. శ్రీధర్ ని కలిసిన తెలంగాణ సినిమా ఎంప్లాయిస్ ఫెడరేషన్ అధ్యక్షులు కరుణాకర్ రెడ్డి, జనరల్ సెక్రెటరీ మూర్తి , కమిటీ సభ్యులు వారిని సోమవారం మర్యాద పూర్వకంగా కలిసి తెలంగాణ సినీ కార్మికుల సమస్యలపై వారికి వివరించారు. సినిమా ఇండస్ట్రీలో తెలంగాణ సినీ కార్మికులకు 48% పని కల్పించాలి. తెలంగాణ సినిమా ఫెడరేషన్ ఆఫీస్ కు స్థలం కేటాయించాలి తెలంగాణ ప్రభుత్వం ఏర్పడ్డాక తెలంగాణలో సినీ కార్మికులకు రావాల్సిన వాటాను వారికి కేటాయించాలి తెలంగాణ సినీ కార్మికులకు 10 లక్షల బీమా . చిత్రపురిలో తెలంగాణ సినీ కార్మికులకు రావాల్సిన ఇళ్ల స్థలాలు వారికి కేటాయించాలని కోరుతూ తెలంగాణ సినిమా కార్మికుల అనేక సమస్యలపై వారికి వివరించారు ఈ సమస్యలను విన్న వారు సానుకూలంగా స్పందించారు.ఈ సందర్భంగా నూతనంగా ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డ కమిటీ ని తెలంగాణ ఫిలిం చాంబర్ ఆఫ్ కామర్స్ వి.ఎల్. శ్రీధర్ శాలువా కప్పి సన్మానించారు మీకు అండగా మేము ఉంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ సినీ అండ్ టీవీ మేకప్ అండ్ హెయిర్ స్టైలిస్ట్ యూనియన్ ప్రెసిడెంట్ జీఆర్పి రఘు ,జనరల్ సెక్రెటరీ కేశవ్, తెలంగాణ 24 క్రాఫ్ట్ అధ్యక్షుడు, జనరల్ సెక్రెటరీ లు పాల్గొన్నారు.

## గౌరవ వేతనాలను ప్రభుత్వం చెల్లించాలి



వాస్తవం : చందుర్తి

ఇందిరా క్రాంతి పదంలో పనిచేస్తున్న రిసోర్స్ పర్సన్ లకు ప్రభుత్వం గౌరవ వేతనాలను అందించాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి రాములు డిమాండ్ చేశారు. చందుర్తి మండలం లో రిసోర్స్ పర్సన్ ల సమస్యలపై సోమవారం కడారి రాములు మాట్లాడుతూ....గత 20 సంవత్సరాలు గా మహిళా పొదుపు సంఘాలు, ఐకేపీ సెంటర్ లలో పనిచేస్తున్న వారికి ప్రభుత్వం రూ.5 వేలు గౌరవ వేతనం ఇస్తోందని, బి ఎల్ ఓ లుగా ప్రభుత్వ సర్వేలు చేయడంలో ప్రభుత్వానికి ప్రజలకు మధ్యన వారధులుగా ఉన్నారని, వారి కష్టాన్ని గుర్తించి తక్షణమే వారి వేతనాలను పెంచాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో చదుర్తి మండల ఐకెపి రిసోర్స్ పర్సన్ లు పాల్గొన్నారు.

# గౌరవ వేతనం పెంపు కోసం జైపూర్ వీవోఏల సమ్మె బాట



వాస్తవం : జైపూర్

నెలకు రూ.26,000 గౌరవ వేతనం, ఉద్యోగ భద్రత, పాలసీ అమలు వంటి న్యాయమైన డిమాండ్ల సాధన కోసం జైపూర్ మండలంలోని 31 మంది గ్రామ సంఘ వీవోఏలు సమ్మె బాట పట్టారు. తమ సమస్యల పరిష్కారం కోసం ఆదివారం జైపూర్ ఇూవీ సీహెచ్.సంతోష్‌కు వినతిపత్రం అందజేసిన వీవోఏలు, ప్రభుత్వం స్పందించకపోవడంతో 18-05-2026 నుంచి శాంతియుత సమ్మె, ధర్నా కార్యక్రమం చేపట్టాలని నిర్ణయించారు.ప్రస్తుతం వీవోఏలు తగిన గౌరవ వేతనం లేకపోవడం, విధుల నిర్వహణకు అవసరమైన ఋఎ వంటి సౌకర్యాలు అందకపోవడం, శాఖాపరమైన హక్కులు, ఉద్యోగ భద్రత లేకపోవడం వంటి అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారు. ఔట్‌సోర్సింగ్ వీవోఏల పెండింగ్ సమస్యలు కూడా ఏళ్లుగా పరిష్కారం కావడం లేదు. పలుమార్లు సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లినప్పటికీ సరైన స్పందన లేకపోవడంతో భారత రాజ్యాంగం కల్పించిన హక్కుల ప్రకారం శాంతియుత ప్రజాస్వామ్య పద్ధతిలో సమ్మెకు దిగాల్సి వచ్చిందని వీవోఏల సంఘం నాయకులు తెలిపారు.వీవోఏలకు నెలకు రూ.26 ,000 గౌరవ వేతనాన్ని వెంటనే అమలు చేయడంతో పాటు పాలసీ వర్తింపజేయాలని, శాఖాపరమైన అన్ని హక్కులు, ఉద్యోగ భద్రత కల్పించాలని వారు ప్రధానంగా డిమాండ్ చేస్తున్నారు. విధుల నిర్వహణకు అవసరమైన ఋఎ సౌకర్యాలు కల్పించి, ఔట్‌సోర్సింగ్ వీవోఏల పెండింగ్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. ఈ అంశాలపై SERP ప్రతినిధులతో చర్చలు జరిపి న్యాయమైన పరిష్కారం చూపాలని, తమ న్యాయమైన సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి శాంతియుత ధర్నాకు సహకరించాలని వినతిపత్రంలో విజ్ఞప్తి చేశారు.

# బండి సంజయ్ రాజీనామా డిమాండ్ చేస్తూ ధర్నా



వాస్తవం : ఎల్లారెడ్డిపేట

రాజన్న సిరిసిల్ల జిల్లా పార్టీ అధ్యక్షులు శ్రీ తోట ఆగయ్య నా యకత్వంలో కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజ య్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూఈరోజు ఉదయం 9:00 గంటలకు .స్థలంసిరిసిల్ల పట్టణంలో పాత బస్టాండ్ వద్ద గల నేతన్న విగ్రహము వద్దలి పార్టీ ఆధ్వర్యం లో ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది.కావున పార్టీ నాయ కులు, కార్యకర్తలు,ప్రజాప్రతినిధులు,మాజీ ప్రజా ప్రతినిధులు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్ర మాన్ని విజయ వంతం చేయగలరని మనవి.అంబేద్కర్ చౌరస్తా నుండి పాత బస్టాండ్ లో గల నేతన్న చౌరస్తా (విగ్రహము) వద్దకు మార్చ బడిందిఁ.ఇట్లు తోట.ఆగయ్య పార్టీ జిల్లా అధ్యక్షు లు,రాజన్న సిరిసిల్ల. నాయకులు పాల్గొంటారు.

# శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో భక్తుల రద్దీ

వాస్తవం : వేములవాడ

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో వేసవి సెలవులు ఉండగా సోమవారం సందర్భంగా భక్తుల రద్దీ భారీగా నెలకొంది.కోరిన కోర్కెలను కొంగు బంగారంగా తీర్చే రాజన్న--భీమన్న అనే విశ్వాసంతో తెలంగాణ నలుమూలల నుంచే కాకుండా ఇతర రాష్ట్రాల నుండి కూడా భక్తులు ఆలయానికి తరలివచ్చారు.కాళేశ్వరం ముక్తేశ్వర స్వామి దేవస్థానం సరస్వతి నది అంత్య పుష్కరాలు, సమ్మక్క సారలమ్మ జాతర, అలాగే తిరుమల తిరుపతి దేవస్థానం, శ్రీశైలం దేవస్థానం వంటి పుణ్యక్షేత్రాలకు వెళ్లే ముందు వేములవాడకు వచ్చి స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకోవడం ఎన్నో ఏళ్లుగా కొనసాగుతున్న ఆనవాయితీగా భక్తులు భావిస్తున్నారు. ఉద్యోగాలు, విదేశీ అవకాశాలు, సంతానప్రాప్తి, నూతన దంపతుల శుభజీవితం, కుటుంబ సౌఖ్యం వంటి కోరికలు స్వామివారిని ప్రార్థిస్తే నెరవేరుతాయని భక్తుల విశ్వాసం. కోరికలు తీరిన అనంతరం భక్తులు తలనీలాలు, కోడెమొక్కులు, రుద్రాభిషేకాలు, అన్నపూజలు, నిత్య కళ్యాణాలు, చండీ హోమాలు, శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతాలు, మహాలింగార్చనలు, ఆకుల పూజలు తదితర మొక్కులు చెల్లిస్తున్నారు. అలాగే స్వామివారిపై విశ్వాసమున్న భక్తులు ఆలయ నిర్మాణం మరియు అభివృద్ధికి తమ వంతు సహాయంగా విరాళాలు కూడా సమర్పిస్తున్నారు.భక్తులు స్వామివారికి తులాభారంగా బెల్లం,



చక్కెర,ఇతర నైవేద్యాలను సమర్పిస్తూ తమ భక్తిని చాటుకుంటున్నారు. ఆలయానికి వచ్చిన భక్తుల కోసం నిత్య అన్నదాన సత్రంలో ఉదయం 6 గంటల నుండి 10:30 గంటల వరకు అన్నసత్ర టికెట్లు ఆలయ ప్రచార శాఖలో అందుబాటులో ఉంచినట్లు అధికారులు తెలిపారు. స్వామివారి నివేదన అనంతరం నిత్య అన్నప్రసాద వితరణ కొనసాగుతోంది.భక్తుల సంఖ్య అధికంగా ఉండటంతో ఆలయ ముఖ్య కార్యాచరణ అధికారి ఎల్ రమాదేవి ఆలయంలో క్షేత్రస్థాయిలో పరిశీలనలు నిర్వహించారు. అతి శీఘ్ర దర్శనం, శీఘ్ర దర్శనం, ఉచిత దర్శనం, అభిషేక టికెట్ల కౌంటర్లు, అద్దె కోడెల విభాగం తదితర ప్రాంతాలను స్వయంగా పరిశీలించి భక్తులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ డీఈఓ భాస్కర శర్మ, ఏఈఓ జి శ్రావణ్, ప్రోటోకాల్ ఏఈఓ జి అశోక్, ఆలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

# దివ్యాంగుల అవస్థలపై జిల్లా కలెక్టర్ సత్వర స్పందన



ఇద్దరికి తక్షణమే బ్యాటరీ ఆపరేటెడ్ ట్రై సైకిళ్లు అందజేత

వాస్తవం : కోనరావుపేట

ఇద్దరు దివ్యాంగుల ఇబ్బందులను చూసి చలించిన రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సత్వరం స్పందించారు. వారి సమస్యకు పరిష్కారం చూపారు.కోనరావుపేట మండలం సుద్దాల గ్రామానికి చెందిన ఉప్పుల శ్రీనివాస్, ముస్తాబాద్ మండలం గూడెం కొమిరే పరశురాములు అనే దివ్యాంగులు సోమవారం ఐడీఓసీకి పని నిమిత్తం వచ్చారు. వారిని చూసిన జిల్లా కలెక్టర్ ఎక్కడి నుంచి వచ్చారు? ఏ సమస్యపై వచ్చారో అడిగి తెలుసుకున్నారు.తాము పనులపై బయటికి వెళ్లేందుకు, పనులు చేసుకునేందుకు ఇబ్బంది పడుతున్నారని గుర్తించి తక్షణమే స్పందించిన జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ వారికి బ్యాటరీ ఆపరేటెడ్ ట్రై సైకిళ్ల అందజేయాలని జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీరాజంను ఆదేశించారు. వారి ఇద్దరికి వెంటనే బ్యాటరీ ఆపరేటెడ్ ట్రై సైకిళ్లు, హెల్మెట్ జిల్లా కలెక్టర్ అందజేశారు.తమ సమస్య, ఇబ్బందులను అర్థం చేసుకొని మానవతా దృక్పథంతో బ్యాటరీ ఆపరేటెడ్ ట్రై సైకిళ్లు అందజేసిన జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ కు దివ్యాంగులు కృతజ్ఞతలు తెలియజేశారు

# వరి ధాన్యం కొనుగోలులో జాప్యంపై రోడెక్కిన రైతన్న

## బిఆర్ఎస్ ఆధ్వర్యంలో ధర్నా రాస్తారోకో

వాస్తవం : చందుర్తి

ఆరుగాలం కష్టపడి పండించిన వరి ధాన్యాన్ని 50 రోజులు గడుస్తున్నప్పటికీ కొనుగోలు చేయకపోవడం ముమ్మాటికి రైతును వంచించడమేనని చందుర్తి మండల బిఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు మ్యాకల ఎల్లయ్య ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. హామీలిచ్చి అధికారం చేపట్టిన కాంగ్రెస్ పార్టీ అవలంబిస్తున్న రైతు వ్యతిరేక విధానాలను ఎల్లయ్య ఎండగట్టారు. వివిధ గ్రామాల నుంచి సోమవారం పెద్ద ఎత్తున తరలివచ్చిన పార్టీ శ్రేణులు రైతులతో కలిసి చందుర్తి మండల కేంద్రంలోని వేములవాడ-కోరుట్ల ప్రధాన రహదారిపై బైఠాయించి రాస్తారోకో చేపట్టారు.కలెక్టర్ రావాలి వద్దు కొనాలి అంటూ కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. దీంతో తీవ్ర ఇబ్బందులు కాగా ఎస్ ఐ జిల్లెల్ల రమేష్ తన పోలీస్ సిబ్బందితో కలిసి ఆందోళనకారులను బుజ్జగించి ధర్నా విరమింప చేశారు.అనంతరం తహశీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి కార్యాలయం ఎదుట బైఠాయించారు. తహశీల్దార్ రావాలి సమాధానం చెప్పాలి అంటూ సుమారు గంట పాటు రైతులు ఆందోళనకు దిగారు. తూకంలో కోతలు లేకుండా వారం రోజుల్లోనే వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ పూర్తి చేయాలని తహశీల్దార్ లైసెట్టి భూపతి, ఏపీ



ఎం కళ్యాణి లకు వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ ల ఫోరం మండల అధ్యక్షులు మరాటి మల్లిక్, ఫ్యాక్స్ చైర్మన్ తిప్పని శ్రీనివాస్, ఏఎంసీ మాజీ చైర్మన్ లు డప్పుల అశోక్, ఏనుగుల శ్రీనివాస్, మాజీ ఎంపీపీ చిలుక పెంటయ్య, నాయకులు ఏకే రావు, మ్యాకల పర్శరాములు, బైరగోని రమేష్, వీర్లపల్లి రాజు, బత్తుల కమలాకర్, దుమ్మ ఆనంద్, సర్పంచులు మాందాల అబ్రహం, సహనాజ్ సమీర్, పోతరాజు భారతి నాగేష్, అశ్విపర్తి శోభారాణి సుధాకర్, అలాగే చంటి బాబురావు, కాపిల్ల శంకర్, బొప్ప వెంకన్న, దారం బాల్ రెడ్డి, మాదాసు ప్రసాద్, మరాటి భూపతి, కొమ్ము రమేష్, పోతరాజు తిరుపతి, ముద్దసాని వెంకటేష్, బొజ్జ దేవరాజు, ఎక్కలదేవి మహేందర్, గసికంటి కిషన్, ఐతం శ్రీను, అనంతుల మోహన్, రాజు వంశీ, మహేష్, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# పెట్రోల్, గ్యాస్ ధరల పెంపు నిర్ణయాన్ని కేంద్రం వెనక్కి తీసుకోవాలి

## టౌన్ కాంగ్రెస్ నాయకుడు కౌన్సిలర్ కారుపోతుల వెంకట్ గౌడ్

వాస్తవం : మోత్కూర్



పెట్రోల్, డీజిల్, జచీ+, వాణిజ్య ఎల్పీజీ గ్యాస్ ధరల పెం పు నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని టౌన్ కా ంగ్రెస్ కాంగ్రెస్ నాయకుడు కౌన్సిలర్ కారుపోతుల వెంకట్ గౌడ్ పత్రిక విలేకరులతో మాట్లాడుతూ. ధరలను నిరంత రం పెంచుతూ కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం మరో సారి ప్రజా వ్యతిరేక విధానాలను బహిర్గతం చేసిందన్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నాయకత్వం లో కేంద్ర ప్ర భుత్వం దేశ ప్రజలను కేవలం పన్నులు చెల్లించే కీలు బొ మ్మలు గా మాత్రమే చూస్తుందని విమర్శించారు. పెట్రోల్, డీజిల్, జచీ+, వాణిజ్య ఎల్పీజీ ధరల పెంపు వల్ల మధ్యతర గతి కుటుంబాలు, చిన్న వ్యాపారులు, హోటళ్లు, రవాణా కార్మికులు, రైతులు, దినసరి కూలీలు నష్ట పోతున్నారని తెలిపారు, రవాణా ఖర్చులు పెరగడం వల్ల ప్రతి నిత్యవసంల వస్తువుల ధర స్వయంచాలకంగా పెరిగి ద్రవ్యోల్బణం మరింత అధికమవు తుందన్నారు. ప్రజల ప్రయోజనాల కంటే ఆదాయం వసూళ్లు, ఎన్నికల రాజకీయాల పైనే బిజెపి ప్రభుత్వం దృష్టి పెట్టిందని విమర్శించారు. ఈ వైఫల్యానికి పెట్రోలియం మంత్రి వెంటనే బాధ్యత వహించి ధరల పెంపు నిర్ణయాన్ని వెనక్కి తీసుకునేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# సెల్ ఫోన్ దొంగలించి ఫోన్ పే నుండి డబ్బులు కాజేసిన వ్యక్తి అరెస్ట్

వాస్తవం : చందుర్తి

సెల్ ఫోన్ దొంగలించి ఫోన్ పే ద్వారా డబ్బులు కాజేసిన వ్యక్తిని సోమవారం అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు చందుర్తి సిఐ కట్ల రవీందర్ ప్రకటించారు.చందుర్తి గ్రామానికి చెందిన రాజూరి మణికంఠ తన కుటుంబ సభ్యులతో తిరుపతి కి వెళ్ళి తిరిగి వస్తుండగా, తిరుపతి రైల్వే స్టేషన్ ముందు విష్ణు నివాసంలో ఏప్రిల్ 9 న రాత్రి 9 గంటలకు తన మొబైల్ ఛార్జింగ్ పెట్టి పడుకోగా లేచి చూసేసరికి ఎవరో గుర్తు తెలియని వ్యక్తి తన మొబైల్ దొంగిలించి ఫోన్లో ఉన్న ఫోన్ పే ల నుండి రూ.87,995 లు తన ప్రమేయం లేకుండా నిందితుడి అకౌంట్ కి పంపించుకున్నాడని మే 5 న చందుర్తి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా పోలీసులు కేసు నమో




దు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు.బ్యాంక్ స్టేట్ మెంట్, కాల్ డాటా, లొకేషన్ ఆధారం గా నిందితుడుని గుర్తించి విచారణ అనంతరం నిందితుడి ని అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు సిఐ తెలిపారు.

# ఆరోగ్య ఫిట్ నెస్‌పై అవగాహన కల్పించేందుకు 2కె రన్

## రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

## హాజరైన జిల్లా ఎస్పీ మహేష్ బి గితే

వాస్తవం : రాజన్న సిరిసిల్ల ప్రతినిధి

విద్యార్థులు, యువతలో ఆరోగ్య ఫిట్ నెస్ పై అవగాహన కల్పించేందుకు ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక 99 లో భాగంగా యువజన క్రీడా వారోత్సవాల్లో 2 కె రన్ నిర్వహించామని రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. ఈ కార్యాచరణలో భాగంగా ఈ నెల 18 నుంచి 23వ వరకు నిర్వహించనున్న యువజన క్రీడా వారోత్సవాల సందర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం నుంచి బతుకమ్మ ఘాట్ వరకు 2 కె రన్ జిల్లా యువజన క్రీడల శాఖ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించగా, ముఖ్య అతిథులుగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, జిల్లాఎస్పీ మహేష్ బి గితే హాజరయ్యారు. జెండా ఊపి 2 కె రన్ ప్రారంభించి.. అంబేద్కర్ విగ్రహం నుంచి బతుకమ్మ ఘాట్ వరకు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. ..సిఎం రేవంత్ రెడ్డి మార్చి 6 న ప్రజా పాలన –ప్రగతి ప్రణాళిక 99 కార్యక్రమాన్ని ప్రారంభించారని గుర్తు చేశారు. ఇందులో భాగంగా జూన్ 12వ తేదీ వరకు 10 శాఖల ఆధ్వర్యంలో జిల్లావ్యాప్తంగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీల్లో ప్రత్యే




క పారిశుధ్య కార్యక్రమాలు, చెత్తాచెదారం తొలగింపు పనులు చేయించామని వివరించారు. వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో వారోత్సవాల సందర్భంగా రెసిడెన్షియల్ విద్యాలయాల్లో విద్యార్థులకు వైద్య పరీక్షలు, ఆరోగ్య అవగాహన సదస్సులు చేపట్టామని వెల్లడించారు. ఆరు రకాల ప్రత్యేక వైద్య నిపుణులతో రోగ నిర్ధారణ పరీక్షలు, సేవలు అందించామని తెలిపారు. పోలీస్, రవాణా శాఖ ఆద్వర్యంలో అరైవ్.. అలైవ్ లో భాగంగా ట్రాఫిక్ నియమాలు, రోడ్డు భద్రతా చర్యలపై అవగాహన కల్పించామని డ్రైవర్లకు వైద్య పరీక్షలు, కంటి పరీక్షలు చేయించామని పేర్కొన్నారు. చైల్డ్ సేఫ్టీ వీక్ కింద మూడేండ్ల వయసు, అలాగే ఆరేండ్లలోపు పిల్లలు తమ సమీపంలోని అంగన్వాడీ కేంద్రంలో నమోదు కావాలని, పోషకాహారం సద్వినియోగం చేసుకోవాలని, డ్రగ్స్ తో కలిగే నష్టాలపై అవగాహన కల్పించామని గుర్తు చేశారు. ఈ నెల 19 న జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో కెరీర్, నైపుణ్యాభివృద్ధి నిర్వహించి, ఉపాధి అవకాశాలు, నైపుణ్యాభివృద్ధి, కెరీర్ మార్గదర్శకత్వంపై యువతకు అవగాహన కల్పించనున్నట్లు పేర్కొన్నారు. ఈ నెల 21న సిరిసిల్లలోని మినీ స్టేడియంలో క్రీడా దినోత్సవంలో భాగంగా కబడ్డీ, వాలీబాల్, కరాటే, షటిల్ బ్యాడ్మింటన్ వంటి పోటీలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈ నెల 22వ జిల్లా స్థాయి ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక సభ నిర్వహించనున్నట్లు తెలిపారు. అదే రోజు ఉదయం వేములవాడ పరిధిలోని లక్ష్మీనరసింహస్వామి ఆలయం, హరిత హోటల్ సమీపంలోని పరిసరాలలో స్వచ్ఛ తెలంగాణ కార్యక్రమం చేపట్టనున్నట్లు తెలిపారు. అదే రోజు సాయంత్రం సిరిసిల్ల కొత్త చెరువు వద్ద సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈ నెల 23 న సిరిసిల్ల బైపాస్ రోడ్డులోని కె కన్వెన్షన్ హాల్‌లో ఉదయం 9 గంటల నుంచి ఉద్యోగ సాధన పేరుతో జాబ్ మేళా నిర్వహించనున్నట్లు తెలిపారు. జిల్లాలోని నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపు నిచ్చారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో నిర్వహించే ప్రతి కార్యక్రమంలో యువత, కిశోర బాల బాలికలు అధిక సంఖ్యలో పాల్గొనాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచించారు. ఈకార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ స్వరూప రెడ్డి, డీవైఎస్ఓ రాందాస్, విద్యార్థిని విద్యార్థులు, యువతి యువకులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీలో రెండు పూటలా క్యాప్చర్ విధానం తీసి వేయాలి

## రెండు సార్లు ఫోటోలు తీసే పద్ధతితో ఉపాధి కార్మికుల అవస్థలు

## ఏజెన్సీ ప్రాంతంలో సిగ్నల్ సమస్యలు

వాస్తవం : చర్ల

ఉపాధి హామీలో రెండు పూటలా ఫోటో క్యాప్చర్ విధానం తీసి వేయాలని, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సభ్యులు బందెల చంటి పిలుపునిచ్చారు. ఉపాధి కార్మికులు రెండు సార్లు ఫోటోలు తీసే పద్ధతితో అనేక అవస్థలు పడుతున్నారని బందెల చంటి తెలిపారు, సోమవారం నాడు పూసుగుప్ప గ్రామంలో ఉపాధి పని చేస్తున్న కూలీలను కలిసి సమస్యలు తెలుసుకున్నారు, ఏజెన్సీ ప్రాంతంలో సెల్ ఫోన్ సిగ్నల్స్ లేక రెండు సార్లు ఫోటోలు పడక గంటల తరబడి ఫోటోల కోసం వేచి చూడాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఉపాధి కార్మికులు ఆవేదన వ్యక్తం చేశారు, మంచినీళ్ళు, టెంటు, మెడికల్ కిట్ వంటి మౌలిక సదుపాయాలు కూడా లేవని చెప్పారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఉపాధి



హామీ పథకాన్ని నిర్వీర్యం చేయడం కోసం కుట్ర పూరితంగా ఈ మార్పులు చేసిందని విమర్శించారు, కేంద్ర ప్రభుత్వం వెంటనే రెండు సార్లు ఫోటోలు తీసే పద్ధతి రద్దు చేయాలని డిమాండ్ చేశారు, ఉపాధి కార్మికుల సమస్యలపై 19వ తేదీన మండల కార్యాలయం ముందు ధర్నా నిర్వహిస్తున్నామని ఉపాధి కార్మికులు అందరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు రామక్రిష్ణ, చిన్నబ్బి ,గంగ, రాంబాబు, సోడి రమేష్, సుజాత, సీతమ్మ, సుశీల తదితరులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులుగా మిరియాలకార్ శ్రీనివాస్ నియామకం

వాస్తవం : ఎల్లారెడ్డిపేట



రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట గ్రామానికి చెందిన మిరియాలకార్ శ్రీనివాస్‌ను జేఎస్ఎస్ జర్నలిస్టుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షునిగా జాతీయ అధ్యక్షుడు మానసాని కృష్ణారెడ్డి ఏకగ్రీవంగా నియమించారు. ఈ సందర్భంగా మిరియాలకార్ శ్రీనివాస్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన జాతీయ అధ్యక్షుడు మానసాని కృష్ణారెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. జర్నలిస్టుల సంక్షేమం కోసం శక్తివంచన లేకుండా కృషి చేస్తానని, జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి ఎప్పుడూ ముందుంటానని పేర్కొన్నారు. సంఘానికి వెన్నెముకలా నిలిచి పనిచేస్తానని, త్వరలోనే పూర్తి స్థాయి జిల్లా కార్యవర్గాన్ని ప్రకటిస్తానని తెలిపారు. అలాగే "వాస్తవం" పత్రిక ఐదు సంవత్సరాలు పూర్తి చేసుకుని ఆరో సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా, ఎన్నో ఆటుపోట్లు ఎదురైనా ఎలాంటి ఒత్తిళ్లకు లొంగకుండా ప్రజా సమస్యలపై నిర్భయంగా పనిచేస్తున్నామని అన్నారు. గ్రామాల అభివృద్ధి, ప్రజా సమస్యల విషయంలో ఎలాంటి రాజీ ఉండదని, ప్రజలు మరియు విలేకరులు అందించే సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు కట్టుబడి ఉంటానని స్పష్టం చేశారు. తన నియామకానికి అభినందనలు తెలిపిన అభిమానులు, మిత్రులు, జర్నలిస్టులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# అంతర్గాం, పాలకుర్తి ముఖ్య నాయకులు కార్యకర్తలతో సమావేశం నిర్వహించిన రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్

వాస్తవం : రామగుండం రూరల్

పెద్దపల్లి జిల్లా రామగుండం మండలం రామగుండం నియోజకవర్గం క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన పాలకుర్తి, అంతర్గం మండలాల ముఖ్య నాయకులు, కార్యకర్తల సమావేశంలో పాల్గొన్నారు. ఈ సమావేశంలో జనగణన కార్యక్రమం, పార్టీ బలోపేతం, గ్రామ స్థాయి కార్యకలాపాలు, ప్రజా సమస్యల పరిష్కారంపై విస్తృతంగా చర్చించారు. నియోజకవర్గంలో పార్టీని మరింత బలోపేతం చేయడానికి ప్రతి నాయకుడు, కార్యకర్త సమన్వయంతో పనిచేయాలని ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ సూచించారు. ప్రజలకు ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ఇంటింటికి తీసుకెళ్లాలని, పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. రాబోయే కార్యక్రమాలలో అందరూ ఐక్యంగా పాల్గొని పార్టీ విజయానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్ర





మంలో ముఖ్య నాయకులు,ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# సమిష్టి కృషి తో నిర్దేశించిన లక్ష్యాలను సాధించాలి

## ఆర్జీ-త్రీ జి.యం

వాస్తవం : రామగిరి

నిర్దేశించిన వార్షిక లక్ష్యాలను అధిగమించడంలో భాగంగా సంబంధిత నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ,అంకిత భావం,సమిష్టి కృషితో,భద్రతతో విధులు నిర్వహించాలని రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్ అన్నారు.సింగరేణి వ్యాప్తంగా నిర్వహిస్తునటువంటి మల్టీ డిపార్ట్మెంటల్ సమావేశాలలో భాగంగా సోమవారం రామగుండం-3 ఏరియాలోని ఓసిపి-2 ఉపరితల గని లో నిర్వహించిన కార్యక్రమాన్ని రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిర్దేశించిన వార్షిక లక్ష్యాలను అధిగమించడంతో పాటు నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ,అంకిత భావం,సమిష్టి కృషితో అందరం భద్రతతో విధులు నిర్వహిస్తూ,ఆర్థిక సంవత్సరానికి నిర్దేశించుకున్న ఉత్పత్తి లక్ష్యాలను అధిగమించడానికి,యంత్రాలను పూర్తిస్థాయిలో వినియోగించి,ప్రస్తుతం నెలకొన్న ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా,పెరుగుతున్న ఖర్చు లను ప్రతి ఉద్యోగి దృష్టిలో ఉంచుకొని డీజిల్ పై ఖర్చు తగ్గిస్తూ యంత్రాలను వినియోగించాలని,మరమ్మత్తులను తగ్గించాలని ప్రతి ఉద్యోగి క్రమశిక్షణతో విధులు నిర్వహిస్తూ,భద్రతతో కూడిన ఉత్పత్తిని సాధించడానికి కృషి చేయాలని అన్నారు.ఈ సమావేశంలో భాగంగా సింగరేణి సాధిస్తున్నటువంటి ప్రగతి,నిర్దేశించిన లక్ష్యాలను అధిగమించడానికి చేసినటువంటి ప్రణాళికల గురించి సంబంధిత అధికారులు పీపీటీ ద్వారా అవగాహన కల్పించారు.దీనిలో భాగంగా సంస్థ అభివృద్ధికి సంబంధించి పలువురు ఉద్యోగులు ఇచ్చినటువంటి సలహాలు,సూచనలను సంబంధిత అధికారులు స్వీకరించారు.ఈ అవగాహన సమావేశాలను మూడు బదిలీ(షిఫ్ట్) లలో గల ఉద్యోగులకు తెలియజేయడం జరుగుతుంది. కార్యక్రమంలో గుర్తింపు,ప్రాతినిధ్య సంఘాల నాయకులు యం.రామచంద్రరెడ్డి,కోట రవీందర్ రెడ్డి,అధికారుల సంఘం అధ్యక్షుడు కోల శ్రీనివాస్,ఏరియా ఇంజనీర్ సుధాకర్ రెడ్డి, ఎస్టేటు జియంలు బి.వి.సత్య నారాయణ,బండి సత్య నారాయణ,ప్రాజెక్ట్ ఆఫీసర్ జె.రాజశేఖర్,ఐఈడి జియం బి.టి.మురళీ కృష్ణ,పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం,ప్రాజెక్ట్ ఇంజనీర్ చంద్రశేఖర్,మేనేజర్ కె.వి.రామారావు,డిప్యూటీ పర్సనల్ మేనేజర్ సునీల్ ప్రసాద్,పిట్ సెక్రెటరీలు సురేష్,రామిండ్ల మనోహర్,ఇతర అధికారులు,కార్మిక సంఘాల నాయకులు ,ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ రాష్ట్ర ఫారెస్ట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పొదెం వీరయ్య ని మర్యాదపూర్వకంగా కలిసిన పెరిక కార్పొరేషన్ వైస్ చైర్మన్ బుడగం శ్రీనివాస్



వాస్తవం : భద్రాచలం

తెలంగాణ రాష్ట్ర పెరిక కార్పొరేషన్ వైస్ చైర్మన్ గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా బుడగం శ్రీనివాస్ తెలంగాణ రాష్ట్ర ఫారెస్ట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్, భద్రాచలం మాజీ శాసనసభ్యులు పొదెం వీరయ్య ని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు.ఈ సందర్భంగా బుడగం శ్రీనివాస్ పెరిక సంఘం కార్పొరేషన్ వైస్ చైర్మన్ గా నియామకం పట్ల అభినందనలు తెలియజేస్తూ పుష్ప గుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో భద్రాచలం మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ పూనెం కృష్ణ, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు చింతరేల రవికుమార్, కాంగ్రెస్ నాయకులు తమ్ముళ్ల వెంకటేశ్వర్లు తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# మే 18 నుండి క్రీడా వారోత్సవాలు

వాస్తవం : హుస్నాబాద్

ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగ మే 18 నుంచి మే 23 వరకు క్రీడావారోత్సవం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్నట్లు మండల విద్యాధికారి బందారి మనీలా తెలిపారు.యువత క్రీడల అభివృద్ధి మరియు ఫిజికల్ లిటరసీ లో భాగంగ యువతకు అవగాహన కల్పించడం కోసం 2కె మారథాన్ రన్ ను జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలుర హుస్నాబాద్ నుండి మినీ స్టేడియం హుస్నాబాద్ వరకు రన్ నిర్వహించినారు. ఈ మారథాన్ రన్ ను ఎంఇఓ బందారి మనీలా జెండా ఊపి ప్రారంభించారు. పీఎం శ్రీ బాలికల పాఠశాల లో(హుస్నాబాద్) క్రీడాకారులకు యోగ మెడిటేషన్ మరియు యోగ ఆసనాలను పిడి ఆర్. శ్రీనివాస్ సాధన చేయించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎం కె. వాసుదేవ రెడ్డి, బాలికల పాఠశాల హెచ్ఎం మహేందర్, పి డి సత్యనారాయణ రెడ్డి,పిడి శ్రీనివాస్, బాడ్మింటన్ కోచ్ దిలీప్ ఠాకూర్,కబడ్డీ కోచ్ కృష్ణ, ఉపాధ్యాయులు రవి సీనియర్ క్రీడాకారులు రిశ్వంత్ మరియు క్రీడాకారులు పాల్గొన్నారు.








# కేంద్ర మంత్రిని బర్తరఫ్ చేయాలి

## కాంగ్రెస్ పాలనలో ఆడపిల్లలకు రక్షణ కరువు

## తీవ్రమైన కేసును నీరుగార్చే ప్రయత్నం చేస్తున్న తెలంగాణ సీఎం

## హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్

వాస్తవం : హుస్నాబాద్

కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమారుడు భగీరథ కేసు విషయంలో మైనర్ బాలికపై అత్యాచార ఘటనను నిరసిస్తూ హుస్నాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద బీఆర్ఎస్ నాయకుడు మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్ ఆధ్వర్యంలో పార్టీ కార్యకర్తలు నాయకులతో కలిసి ధర్నా కార్యక్రమం చేపట్టారు. పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ రోడ్డుపై నిరసన తెలపడంతో వాహనాలు ఎక్కడికక్కడ నిలిచి పోయాయి. దీంతో గంటసేపు రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. చివరికి పోలీసులు జోక్యం చేసుకొని నిరసన తెలుపుతున్న వారిని అక్కడి నుండి పక్కకు పంపించి వేశారు. అనంతరం బీఆర్ఎస్ నాయకులు మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్ మాట్లాడారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ కొడుకు ఫోక్సో కేసు పై నిష్పాక్షిక విచారణ కోసం బండి సంజయ్ ను బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. ప్రధానమంత్రి మోడీ బేటీ బచావో... బేటి పడావో నినాదం కేవలం నినాదానికి మాత్రమే పరిమితమైందని భారత దేశంలో మొట్టమొదటిసారి కేంద్రమంత్రి కొడుకు మీద లూకౌట్ నోటీస్ ఇచ్చే పరిస్థితి రావడం సిగ్గుచేటు అన్నారు. కేంద్ర మంత్రిని బర్తరఫ్ చేయకపోతే విచారణ సజావుగా సాగే పరిస్థితి కనబడడం లేదన్నారు. తప్పు చేసిన కొడుకును తొమ్మిది రోజులు మంత్రి బండి సంజయ్ దాచి పెట్టారని ఇలాంటి వ్యక్తులు పదవుల్లో కొనసాగడం తెలంగాణకే కాదు భారతదేశానికి అవమానకరం అన్నారు. మైనర్ బాలికకు అన్యాయం చేసింది కేంద్ర మంత్రి కొడుకైతే మైనర్ బాలిక తల్లిదండ్రులని భయభ్రాంతులకు గురి చేసింది స్వయంగా కేంద్ర మంత్రేనని చెప్పారు. ఇంతటి తీవ్రమైన కేసును నీరుగార్చే ప్రయత్నం చేసింది తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అని మండిపడ్డారు. హనీ ట్రాప్ అని మీడియాను మనీ ట్రాప్ పడేసి మీడియాను గొంతు నొక్కి వార్తలు రానీయకుండా సీఎం రేవంత్ రెడ్డి కేంద్ర మంత్రి బండి సంజయ్ చేశారని అన్నారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ ను వెంటనే బర్తరఫ్ చేయాలని కేంద్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. లేనిచో ఏ ఆడపిల్ల కూడా ధైర్యం చేయదని తన మీద ఏ అఘాయిత్యం జరిగినా ముందుకు వచ్చే ధైర్యం ఆడబిడ్డలు చేయరని అన్నారు. కేంద్ర మంత్రి ఎన్ని రకాలుగా బెదిరింపులు ఒత్తిళ్లు తెచ్చినప్పటికీ బాధిత బాలికకు తల్లి అండగా నిలబడి అదరకుండా బెదరకుండా ఉండడం ధైర్యానికి ప్రతీక అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి కేంద్రమంత్రి బండి సంజయ్ ఇద్దరు కుమ్మక్కై ఆ అమ్మాయికి అన్యాయం చేయాలనుకున్నప్పటికీ ఆ తల్లిదండ్రులు వెనుకడుగు వేయలేదు అన్నారు. వారికి అండగా పార్టీ నిలబడుతుందని, మహిళా నాయకత్వం మరియు మహిళా విభాగానికి కూడా అభినందనలు చెప్పాల్నారు. ఈ విషయంలో మహిళ నాయకత్వం ముందుండి నిరసనలు తెలిపారని, పార్టీ జనరల్ సెక్రెటరీ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కొట్లాడారని విద్యార్థి సంఘాలు, సోషల్ మీడియా వారియర్స్ పోరాటం ఫలించింది అన్నారు. అందరు పోరాటం వల్ల ఆ అమ్మాయికి న్యాయం జరిగే పరిస్థితి కనబడుతుందని, న్యాయవ్యవస్థపై కూడా పూర్తి నమ్మకం ఉందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలో ఉన్న బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమంలో పాల్గొన్నారు.



## ప్రతిభ విద్యార్థులకు ఆత్మీయ అభినందనలు



వాస్తవం : వేములవాడ

ముదిరాజు జిల్లా సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో వేములవాడ మండలం అగ్రహారం లోని శ్రీ కన్వెన్షన్ లో సోమవారం ప దవ తరగతి, ఇంటర్ ఫలితాల్లో ప్రతిభ చూపిన ఆణిముత్యా ల ఆత్మీయ అభినందన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముదిరాజు జిల్లా అధ్యక్షులు, ఉపాధ్యక్షు లు, సర్పంచ్ లు, మండలశాఖ, గ్రామశాఖ అధ్యక్షులు, ఉపా ధ్యక్షులు, ప్రముఖ ఎన్ఆర్ఐ లు, కుల పెద్దలు, కుల బంధు వులు పాల్గొన్నారు. ముదిరాజు విద్యార్థిని విద్యార్థులను ప్రోత్స హిస్తూ వాళ్ళకు మనో ధైర్యాన్ని కల్పించి ముందుకు నడిపి ంచాలని కోరారు.

## రైతుల ముంగిట్లో శాస్త్రవేత్తలు



వాస్తవం : చందుర్తి

చందుర్తి మండల కేంద్రంలోని రైతు వేదికలో సోమవారం రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమంలో అన్నదాతలకు అవగాహన కల్పించారు.తక్కువ పెట్టుబడితో ఎక్కువ దిగుబడి వచ్చే సాగు పద్ధతిపై రైతులకు క్షుణ్ణంగా వివరించారు.ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సర్పంచ్ పులి సత్యం గౌడ్, మండల వ్యవసాయఅధికారి దుర్గరాజు, విద్యాలయం ప్రొపె సర్ సురేష్, ఏఎంసి డైరెక్టర్ నాగుల శంకర్, వ్యవసాయ వి స్తరణ అధికారి యోగేశ్వర్, రైతులు పాల్గొన్నారు.తక్కువ పె ట్టుబడితో ఎక్కువ దిగుబడి వచ్చే సాగు పద్ధతిపై రైతులకు క్షు ణ్ణంగా వివరించారు.

## వాగులోఈతకు వెళ్లి ముగ్గురు బాలురు మృతి



వాస్తవం : అందోల్

అందోల్ నియోజకవర్గం లోనిరాయికోడ్ పోలీస్ స్టేషన్ పరిధి లోపిప్పడ్‌పల్లి మధిర గ్రామ మైన రామోజిపల్లిలో విషాద ఘ టన చోటుచేసుకుంది.గ్రామ సమీపంలోని నల్లవాగులో ఈత కు వెళ్లిన ముగ్గురు బాలురు ప్రమాదవశాత్తు నీటిలో మునిగి మృతి చెందారు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. రా మోజిపల్లికి చెందిన రాయిపల్లి చంద్రయ్య కుమారుడు నిరం జన్ (12),మున్నూరుకాపు బస్వరాజు(10),మున్నూరుకాపు మనోజ్ (12) లు గ్రామ సమీపంలోని నల్లవాగుకు ఈతకు వెళ్లారు. ఈ సందర్భంగా నీటిలో ఈత కొడుతూ ప్రమాదవ శాత్తు ముగ్గురూ మునిగిపోయారు.సమాచారం అందుకున్న కుటుంబ సభ్యులు,గ్రామస్తులు వెంటనే గాలింపు చర్యలు చేపట్టగా ముగ్గురు బాలుర మృతదేహాలు లభ్యమయ్యాయి. ఘటనపై రాయికోడ్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు అ నంతరం మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం జహీరాబాద్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి దర్యాప్తు ప్రారంభించారు.ఈఘ టనతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

# ఆరకటిక సమస్యలపై కలెక్టర్ కలిసిన ఆరెకటిక మండల అధ్యక్షులు మిరియాలు కార్ శ్రీనివాస్ ఆరెకటిక బృందం

వాస్తవం : ఎల్లారెడ్డిపేట

సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్లు కలిసిన ఆరెక టిగా సంఘం గత తాతల ముత్తాతల నుండి మా సమాధులు నిర్మించుకుంటున్నాం కానీ కొంతమందికి కావాలని ఎకరం పట్టా ఇచ్చారని మాకు తెలిసింది వారికి ఎలా ఇచ్చారో మాకు కూడా మా యొక్క సమాధులకు పట్టా ఇవ్వాలని సమాధుల తో పాటు ఫోటోలు గత సమాధులు దాదాపుగా 78 సంవత్స రాలుగా నిర్మించుకున్నటువంటి సమాధులు ఫోటో కాఫీతో పాటు వినతిపత్రం సమర్పించారు వెంటనే ఎల్లారెడ్డిపేట డి పిటి ఎమ్మార్వో పిలిపించి దీనిపై విచారణ జరిపించాలని డి పి టి ఎమ్మార్వో ఆదేశాలు జారీ చేశారు అని లేనిపక్షంలో వారికిటికలు ఏకమై ఎమ్మార్వో ఆఫీస్ ముట్టడి కార్యక్రమం అతి త్వరలో చేపడతామని అవసరమనుకుంటే నిరాహార దీక్ష చేయడానికి అయిన సిద్ధంగా ఉన్నామని రాష్ట్ర అభివృద్ధి సం ఘం మల్లారెడ్డిపేట మండలం సంఘం అధ్యక్షులు మిర్యాల గూడ శ్రీనివాస్ అన్నారు వెంటనే సమస్యకు పరిష్కారం చే యాలని స్థలాన్ని సందర్శించాలని ఆరేకటికెలకు .అన్యాయం చేస్తే ఊరుకునేది లేదని మిరియాలు శ్రీనివాస్ ఆరెకటికల ప క్షాన ఘాటుగా విమర్శించారు ఓటు రాజకీయాల కొరకు ప్ర జలను మధ్య పెట్టవద్దని మిరియాలుకారి శ్రీనివాస్ హెచ్చ రించారు ఎమ్మార్వో వెంటనే స్థలాన్ని సందర్శించాలని హద్దు






లు ఏర్పాటు చేయాలని మిరియాలుకార్ శ్రీనివాస్ ఆరెకటిక సంఘం డిమాండ్ చేశారు.

# కాంగ్రెస్‌లో కొత్త బాధ్యతల కేటాయింపు

వాస్తవం : జైపూర్

జైపూర్ మండల కాంగ్రెస్ పార్టీలో కొత్త కమిటీల నియామకా లతో కార్యకర్తల్లో ఉత్సాహం పెరిగింది.మంచిర్యాల జిల్లా కాం గ్రెస్ కమిటీ అధ్యక్షుడు పిన్నింటి రఘునాథ్ రెడ్డి ఆధ్వర్యంలో, మండల అధ్యక్షుడు చల్లా విశ్వంబర్ రెడ్డి సూచనల మేరకు జైపూర్ మండల కమిటీకి సంబంధించిన పలు పదవుల ని యామకాలను అధికారికంగా ప్రకటించారు.చెన్నూర్ నియోజ కవర్గ పరిధిలో పార్టీని గ్రామ స్థాయి నుంచి మరింత బలో పేతం చేయాలనే ఉద్దేశంతో ఈ కమిటీలను ఏర్పాటు చేసిన ట్లు పేర్కొన్నారు.మండల వైస్ ప్రెసిడెంట్లుగా సుంకరి శ్రీనివా స్, ఉస్కమల్ల రాములు, పాత ప్రశాంత్, జంగిటి రమేష్‌లను నియమించారు. జనరల్ సెక్రటరీలుగా మంతెన లక్ష్మయ్య, వేముల రవీందర్ గౌడ్, చిదిరాల మహిపాల్ రెడ్డి, తుంగపిం డి ఆనంద్, దుర్గం లింగయ్యలకు బాధ్యతలు అప్పగించారు. స్పోక్స్ పర్సన్‌గా జలంపెల్లి మల్లేష్‌కు అవకాశం కల్పించారు. సెక్రటరీలుగా ఎండీ జైనుద్దీన్, గుడుగుల దేవేందర్, వడ్లకొం డ వెంకటస్వామి గౌడ్, బేముని సంజీవ్, వేముల సతీష్ కు మార్, జోగురు శ్రీనివాస్, జలంపెల్లి మల్లేష్, కొడదర్ సాయి సూర్య, అన్నం వెంకన్న, కామెర సతీష్‌లను ఎంపిక చేశారు.



Cell: 9849444744
9849344744
e-mail: adcc.adilabad@gmail.com

DISTRICT CONGRESS COMMITTEE MANCHERIAL

PINNINTI RAGHUNATH REDDY
DISTRICT PRESIDENT

Offi. & Res.: H.No. 1-241/1
Journalist Colony, Ward No. 7
Beside MR Garden, Gaddaragadi
Ramakrishnapur - 504 301
Mancherial Dist. Telangana

SECRETARIES

| S.NO | NAME OF THE PERSON | AGE | MOBILE NO | CASTE/SUB CASTE | VILLAGE |
|---|---|---|---|---|---|
| 1 | MD Jainuddin | 39 | 9866203586 | BC-Minority | Indaram |
| 2 | Gudugula Devendar | 35 | 9676906674 | BC-Boya | Kankur |
| 3 | Vadlakonda VenkataSwamy Goud | 50 | 9919690565 | BC-Goud | Velala |
| 4 | Bemuni Sanjeev | 30 | 9550912092 | ST-Nayakapodu | Venkatraopalle |
| 5 | Vemula Sathish kumar | 32 | 9618292204 | BC-Goud | Narsingapur |
| 6 | Joguru Srinivas | 35 | 9849716363 | SC-Nethakani | Narva |
| 7 | Jalampelli Mallesh | 40 | 9989132819 | SC-Madiga | Gangipelli |
| 8 | Kodadar Sai Surya | 28 | 7093999466 | BC-Jangam | Mudigunta |
| 9 | | | | | |
| 10 | Annam Venkanna | 55 | 9032599413 | BC-Bukka | Shettpalli |
| 11 | Kamera Sathish | 37 | 7396830052 | SC-Nethakani | Narva |

EXECUTIVE MEMBERS

| S.NO | NAME OF THE PERSON | AGE | MOBILE NO | CASTE/SUB CASTE | VILLAGE |
|---|---|---|---|---|---|
| 1 | Lambu Devender Reddy | 65 | 9000751735 | OC-Reddy | Kistapur |
| 2 | Thummala Devendar Reddy | 60 | 6304414779 | OC-Reddy | Pownur |
| 3 | Chippakurthi Durhaiah | 66 | 9908595146 | SC-Madiga | Indaram |
| 4 | Gudelli Raji Reddy | 68 | 8008773528 | OC-Reddy | Gangipelli |
| 5 | Chippakurthi Ramchandar | 52 | 9866264127 | SC-Madiga | Tekumatla |
| 6 | Golada Ramesh | 35 | 8639457596 | BC-Bestha | Shettpalli |

MEDIA & COMMUNICATION

| S.NO | NAME OF THE PERSON | AGE | MOBILE NO | CASTE/SUB CASTE | VILLAGE |
|---|---|---|---|---|---|
| 1 | Pujari Shekar | 45 | 9390787690 | BC-Goud | Pownur |

SOCIAL MEDIA COMMITTEE

| S.NO | NAME OF THE PERSON | AGE | MOBILE NO | CASTE/SUB CASTE | VILLAGE |
|---|---|---|---|---|---|
| 1 | Kasipeta sathish | 38 | 9963692683 | SC-Madiga | Narsingapur |
| 2 | Palla Nagesh | 35 | 9966060908 | BC-Boya | Kankur |

అలాగే ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులుగా లంబు దేవేందర్ రెడ్డి, తుమ్మల దేవేందర్ రెడ్డి, చిప్పకుర్తి దుర్గయ్య, గుడెల్లి రాజిరెడ్డి, చిప్పకుర్తి రామ్‌చందర్, గొలాడ రమేష్‌లకు చోటు కల్పించా రు.మీడియా కమ్యూనికేషన్ బాధ్యతలను పూజారి శేఖర్‌కు అప్పగించగా, సోషల్ మీడియా కమిటీలో కాశిపేట సతీష్, పల్లా నాగేశ్‌లను నియమించారు.కొత్తగా నియమితులైన నా యకులు పార్టీ అధిష్టానానికి కృతజ్ఞతలు తెలుపుతూ, కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లి గ్రామస్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తామని తెలిపారు.

# మానవత్వాన్ని చాటుకున్న మోత్కూర్ పోలీస్ ఇన్స్పెక్టర్

### సి.వెంకటేశ్వర్లు మరియు మోత్కూర్ పోలీసులు

వాస్తవం మోత్కూర్

మోత్కూర్ మున్సిపల్ కేంద్రంలోని చెరువు కట్ట ప్రాంతంలో పబ్లిక్ టాయిలెట్‌ను ఆశ్రయంగా మార్చుకొని జీవనం సాగిస్తు న్న నిరాశ్రయ మహిళ విషయంపై ప్రచురితమైన కథనానికి స్థానిక పోలీసులు స్పందించారు. మానవత్వంతో ముందుకు వచ్చిన మోత్కూర్ పోలీసులు ఆ మహిళను సురక్షిత ఆశ్రయా నికి తరలించి తమ బాధ్యతను చాటుకున్నారు.తన పేరు మనిషాబాయి అని, స్వస్థలం మహారాష్ట్ర అని చెప్పుకున్న ఆ మహిళ గత కొంతకాలంగా మోత్కూర్ పరిసరాల్లో భిక్షాటన చేస్తూ జీవనం సాగిస్తోంది. తలదాచుకునే స్థలం లేక చివరకు ఉపయోగంలో లేని పబ్లిక్ టాయిలెట్‌లోనే నివసిస్తున్న విష యం స్థానికంగా చర్చనీయాంశమైంది. ఈ దృశ్యంపై ప్రజల్లో ఆవేదన వ్యక్తమవుతుండగా, ప్రచురితమైన కథనం అధికార యంత్రాంగాన్ని కదిలించింది.దీనిపై స్పందించిన మోత్కూర్ ఇన్స్పెక్టర్ సి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో పోలీసులు సోమవారం ఆ మహిళను యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ కేంద్రం లో ఉన్న అనాథ ఆశ్రమానికి తరలించారు. అక్కడ ఆమెకు



ఆశ్రయం, ఆహారం, అవసరమైన సంరక్షణ కల్పించేలా చర్య లు చేపట్టినట్లు సమాచారం. సమాజం అంచుల్లో మిగిలిపో యిన నిరాశ్రయుల పట్ల పోలీసులు మానవత్వంతో స్పందిం చడం అభినందనీయమని స్థానికులు పేర్కొన్నారు. వార్త కథ నంపై వెంటనే స్పందించి మహిళకు సహాయం అందించిన పోలీసులకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.




# అక్రమ ఇసుక రవాణా



## రెండు ట్రాక్టర్లు స్వాధీనం

వాస్తవం : దూల్మిట్ట

మండలంలో బైరాన్ పల్లిలో ఉదయం సుమారు 4గంటల సమయంలో మద్దూరు ఎస్ఐ ఎండి. ఆసిఫ్, బ్లూ కోల్ట్ సిబ్బంది శ్రీనివాస్, మనోజ్ లతో కలిసి పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా బైరన్‌పల్లి గ్రామ శివారులోని జెనిగల వాగు నుండి ఎటువంటి అనుమతులు లేకుండా ఇసుకను అక్రమంగా తవ్వి అధిక ధరలకు విక్రయిస్తున్నారనే విశ్వసనీయ సమాచారం అందిన వెంటనే ఉదయం 4:30 గంటలకు పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని తనిఖీలు చేపట్టారు. అనుమానాస్పదంగా వస్తున్న రెండు ట్రాక్టర్లను ఆపి పరిశీలించగా వాటిలో అక్రమంగా తవ్విన ఇసుక ఉన్నట్లు గుర్తించారు. డ్రైవర్లను విచారించగా ఎటువంటి అనుమతి పత్రాలు లేవని అంగీకరించారు.పట్టుబడిన వారు,నందనబోయిన హరీష్ బైరన్‌పల్లి,మోటం రాజశేకర్ ముదిరాజ్ బైరన్‌పల్లి డ్రైవర్,హరీష్ తన స్వంత ట్రాక్టర్‌తో జెనిగల వాగు నుండి అక్రమంగా ఇసుక తవ్వి పరిసర గ్రామాల్లో విక్రయిస్తున్నానని తెలిపాడు, రాజశేకర్ బైరన్‌పల్లికి చెందిన రాగుల వేణు ట్రాక్టర్‌ను నడుపుతూ అక్రమ ఇసుక రవాణా చేస్తున్నట్లు తెలిపాడు.స్వాధీనం చేసుకున్న వాహనాలు రిజిస్ట్రేషన్ నంబర్ లేని సోనాలిక ట్రాక్టర్ ఎటువంటి రిజిస్ట్రేషన్ నంబర్లు లేవు. పంచుల సమక్షంలో పంచనామా నిర్వహించి వాహనాలు, ఇసుకను మద్దూరు పోలీస్ స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేశారు.

# బాధితుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా గ్రీవెన్స్ డే

## రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బిగితే

వాస్తవం : రాజన్న సిరిసిల్ల (ప్రతినిధి)

ప్రజల వద్ద నుండి ఫిర్యాదులు స్వీకరించి సమస్యల పరిష్కారమే లక్ష్యంగా బాధితులకు సత్వర న్యాయం చేయడానికి ప్రతి సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి గితే తెలిపారు.జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి 37 ఫిర్యాదులు స్వీకరించి, ఆయా పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ చేసి బాధితుల సమస్యలను చట్టపరంగా త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా ఎస్పీ ఆదేశించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మహేష్ బి గితే మాట్లాడుతూ.....ప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువ చేయడమే లక్ష్యంగా, ప్రజా సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేయడం జరుగుతుందని, పోలీస్ అధికారులు, సిబ్బంది పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా ప్రవర్తించి, వినతులు, ఫిర్యాదులు స్వీకరించి, అవసరమైతే క్షేత్ర స్థాయిలో పరిశీలించి చట్ట ప్రకారం బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలన్నారు. తద్వారా ఫిర్యాదుదారునికి పోలీస్ శాఖపై భరోసా, నమ్మకం కలుగుతుందన్నారు. గ్రీవెన్స్ డే లో వచ్చిన ఫిర్యాదులు ఆన్ లైన్ లో పొందుపరుస్తూ ఏ మేరకు పరిష్కారం అయ్యాయో ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ ప్రజలకు మరింత సమర్ధవంతంగా సేవలందించడం జరుగుతుందని అన్నారు. గ్రీవెన్స్ డే ద్వారా ప్రజలు నేరుగా తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావడం ద్వారా సాధ్యమైనంత త్వరగా వాటిని పరిష్కరించేలా చూస్తామని ఎస్పీ తెలిపారు.






# రోహిణి కార్తె సమీపిస్తున్నా... కొనుగోళ్లలో వేగవంతం శూన్యం

## వడ్లు,మక్కలు, సన్ ఫ్లవర్ తక్షణమే కొనుగోలు చేయాలి

## హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే వొడితెల సతీష్ కుమార్

వాస్తవం : హుస్నాబాద్

మరికొన్ని రోజులైతే రోహిణి కార్తె ప్రారంభం అవుతుంది. రైతులు పొలం పనులకు సన్నద్ధమవుతారు. అయినా కూడా ఇప్పటివరకు ధాన్యం కొనుగోళ్లలో వేగవంతం లేకపోవడం వల్ల రైతులు వడ్లు ఎప్పుడూ అమ్ముడు పోతాయా అని ఎదురు చూస్తున్నారని హుస్నాబాద్ నియోజకవర్గంలో రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేయించడంలో మంత్రి పొన్నం ప్రభాకర్ ఘోరంగా విఫలమయ్యాడని హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే వొడితెల సతీష్ కుమార్ అన్నారు. సోమవారం హుస్నాబాద్ మండలం పందిళ్ళ గ్రామ పరిధిలోని శ్రీ వెంకటేశ్వర పారాబాయిల్డ్ మిల్లుతోపాటు సమీపంలోని పలు రైస్ మిల్లులను ఆయన సందర్శించి ధాన్యం నిలువలు, కొనుగోళ్లపై ఆరా తీశారు. ఈ సందర్భంగా సతీష్ కుమార్ మాట్లాడుతూ... హుస్నాబాద్ లో ఎన్నో మార్పులు చేస్తానని, ఇది ప్రజా ప్రభుత్వమని, రైతు ప్రభుత్వం అని నిరంతరం ప్రకటనలు చేసే మంత్రి నియోజకవర్గంలో జరుగుతున్న ధాన్యం, మక్కలు, పొద్దు తిరుగుడు కొనుగోళ్లపై ఇప్పటివరకు కనీసం జిల్లా స్థాయి అధికారులతో రివ్యూ నిర్వహించకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రైతులు ఎన్నడు కూడా తమ పంటను విక్రయించడంలో ఇబ్బందులు పడలేదన్నారు. రైతులు పండించిన ప్రతి గింజను కొనుగోలు చేసిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానికి చెందుతుందన్నారు. గతేడాది ధాన్యం నిలువలే రైస్ మిల్లుల్లో ఉన్నందున ప్రస్తుతం కొనుగోలు జరగడం లేదన్నారు. మంత్రిగా ఉన్న పొన్నం ప్రభాకర్ మిల్లుల్లో ఉన్న పాత స్టాకును ఖాళీ చేయించడంలో నిర్లక్ష్యం చేయడం వల్లే కొత్త స్టాకును మిల్లు యజమానులు తీసుకోలేకపోతున్నారని అన్నారు. ఒక మంత్రి ప్రాతినిధ్యం వహించే నియోజకవర్గం లోని రైతులే ఇంత ఇబ్బందులకు గురవుతున్నారంటే సాధారణ నియోజకవర్గాల్లో రైతుల పరిస్థితి ఏమిటో అర్థమవుతుందన్నారు. వెంటనే మంత్రి పొన్నం స్పందించి జిల్లా స్థాయిలో కలెక్టర్ ఆధ్వర్యంలో రివ్యూ నిర్వహించి హుస్నాబాద్ నియోజకవర్గంతో పాటు జిల్లాలో వడ్లు, మక్కలు, పొద్దు తిరుగుడు పంటలను వెంటనే కొనుగోలు పూర్తిచేయాలని డిమాండ్ చేశారు. రోహిణి కార్తె సమీపిస్తున్నదని, వానాకాలం పనులకు సన్నద్ధమవుతున్న రైతులకు ఇంకా వడ్లు అమ్ముకునే పరిస్థితి లేకపోవడం దారుణం అన్నారు. వెంటనే స్పందించి కొనుగోలు వేగవంతం చేయకుంటే రైతుల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

